కేంద్ర మంత్రి రేసులో 'బండి'



బీజేపీ వర్గాల్లో చర్చ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో రెండోసారి వరుసగా ఎంపీగా గెలిచిన బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి బండి సంజయ్‌కుమార్‌కు కేంద్రమంత్రి వర్గంలో చోటు దక్కుతుందని ప్రచారం జరుగుతోంది. పార్లమెంట్ ఎన్నికల ప్రచార సమయంలోనే ఈసారి గెలిస్తే కేంద్రంలో మంత్రి అవుతారని, నియోజకవర్గానికి, జిల్లా అభివృద్ధికి దోహదపడేలా నిధులు మంజూరవుతాయని పార్టీనా యకులు, శ్రేణులు ప్రజలకు వివరిస్తూ వచ్చారు. ప్రజలకు వివరించడమే కాకుండా వారు దీనిని బలంగా నమ్మారు. ఈ నియోజకవర్గంలో ఎంపీలుగా గెలిచిన కేసీఆర్, వినోద్‌కుమార్‌లాంటి హేమాహేమీల మెజార్టీ రికార్డులను బ్రేక్ చేస్తూ 2,25,209 ఓట్ల ఆధిక్యాన్ని సాధించి రెండోసారి ఎంపీగా గెలవడంతో సంజయ్‌కి మంత్రి పదవి తప్పక లభిస్తుందని భావిస్తు న్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన బండిని ఆ పదవి నుంచి తప్పించిన సమయంలో, మంత్రి వర్గ విస్తరణ సమయంలో ఆయనకు అవకాశం ఉంటుందని ప్రచారం జరిగింది. మంత్రి పదవికి బదులు ఆయనను పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించి పెద్ద పీట వేశా రు. ఇప్పుడు ఆ హోదాతోనే ఆయనకు మంత్రి పదవి ఇవ్వడం ఖాయమని చెబుతున్నారు.

● పోటీ తీవ్రంగా ఉన్నా..

రాష్ట్రంలో ఎనిమిది మంది ఎంపీలుగా గెలవడంతో పోటీ తీవ్రంగానే ఉండే అవకాశమున్నది. ఈసారి కేంద్ర మంత్రి వర్గంలో రాష్ట్రం నుంచి ఇద్దరికి చోటు లభిస్తుందని భావిస్తున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిని కూడా మారుస్తారని ప్రచారం జరుగుతోంది. అందులో బండి సంజయ్ తప్పకుండా ఉండే అవకాశముందని పార్టీవర్గాలు అంటున్నాయి. ఆయన ఇదివరకే రాష్ట్ర అధ్యక్ష పదవిని నిర్వహించడంతో ఈసారి ఆ పదవిలో కాకుండా మంత్రివర్గంలో సహాయ మంత్రిగా గానీ, ఇండిపెండెంట్ హోదాలో మంత్రి పదవి ఇస్తారని పార్టీవర్గాలు చర్చించుకుంటున్నాయి. మంత్రి పదవి రేసులో బీసీ సామాజిక వర్గం నుంచి బండి సంజయ్‌కుమార్, ఈటల రాజేందర్, రెడ్డి సామాజికవర్గం నుంచి కిషన్‌రెడ్డి, డీకే అరుణ పేర్లు తెరపైకి వస్తున్నాయి. రాష్ట్ర అధ్యక్ష పదవికి మెదక్ ఎంపీ రఘునందన్‌రావు పేరును, ఎన్నికల సమయంలో ఏపీ ఇన్‌చార్జిగా పనిచేసిన రాష్ట్రానికి చెందిన పేరాల శేఖర్‌రావు పేరును పరిశీలిస్తున్నారని, వీరిలో ఒకరు అధ్యక్షులవుతారని కూడా ప్రచారం జరుగుతోంది. బీజేపీ జాతీయ నాయకత్వం దృష్టి ప్రధానంగా రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఎలా అన్నదానిపైనే ఉండడంతో ఆ దిశగానే ఉపయోగపడే నాయకత్వాన్ని రూపొందిస్తారని, అందుకు దోహదపడే వారిని కేంద్రమంత్రులుగా, రాష్ట్ర అధ్యక్షుడిగా నియమిస్తారని పార్టీవర్గాలు అంటున్నాయి. ఆర్‌ఎస్‌ఎస్ అండదండలు ఉండడం, రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేయడం, రెండోసారి ఎంపీగా గెలుపొందడం, అన్నింటికంటే ముఖ్యంగా ప్రధాని మోదీ, అగ్రనేత అమిత్‌షా సానుకూలంగా వ్యవహరించే అవకాశాలు ఉండడంతో బండి సంజయ్‌కి కేంద్ర మంత్రి పదవి దక్కడం ఖాయంగా జిల్లా బీజేపీ వర్గాలు, రాష్ట్రంలోని పార్టీశ్రేణులు భావిస్తున్నాం

పర్యావరణాన్ని పరిరక్షించాలి

- ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి
- కలెక్టర్ పమేలా సత్పతి



మొక్కలు నాటుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ రూరల్, జూన్ 5: పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాలని కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. బుధవారం కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంల్లో కలెక్టర్ మాట్లాడుతూ మహిళలందరూ పెద్ద ఎత్తున మొక్కల పెంపకం చేపట్టాలని సూచించారు. చెట్లను ఇష్టం వచ్చినట్టు నరికి వేయవద్దన్నారు. ప్రతి ఇంట్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, పచ్చదనం పరిశుభ్రతకు ప్రాధా న్యం ఇవ్వాలని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లా డుతూ పర్యావరణ పరిరక్షణతో మానవాళికి ఎంతో లాభం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో డీఆర్డీవో శ్రీధర్, డీపీవో రవీందర్, ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, యూనిసెఫ్ జిల్లా కో ఆర్డినేటర్ కిషన్‌స్వామి, ఎంపీడీవో సంజీవరావు, ఎంపీవో జగన్మోహన్‌రెడ్డి, ఈజీఎస్ ఏపీవో శోభరాణి పాల్గొన్నారు.

నేటి నుంచి ఎస్‌యూ సెర్చ్ కమిటీ సమావేశం



శాతావాహన యూనివర్సిటీ

గణేశ్‌నగర్, జూన్5: శాతవాహన యూనివర్సిటీ సహా రాష్ట్రంలో ఉన్న అన్ని విశ్వవిద్యాలయాలకు వైస్ చాన్స్‌లర్ల నియామకం కోసం సెర్చ్ కమిటీ సమావేశాలు గురువారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్టు తెలుస్తోంది. శాతవాహన విశ్వవిద్యాలయం నుంచి వైస్ ఛాన్స్‌లర్ పోస్టుకు గాను 150పైగా మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటి వరకు శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ పదవి కోసం ప్రస్తుత ఫిజికల్ ఎడ్యుకేషన్ బోర్డ్ ఆఫ్ స్టడీ చైర్మన్ ప్రొఫెసర్ రాజేష్ కుమార్, తెలంగాణ యూనివర్సిటీ మాజీ రిజిస్టర్ ప్రొఫెసర్ శివశంకర్ గౌడ్, కాకతీయ యూని వర్సిటీ మాజీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ మహేందర్‌రెడ్డి, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ రవీందర్, ప్రొఫెసర్ సారంగపాణి, జేఎన్టీ యూాయూనివర్సిటీ ప్రొఫెసర్ మార్కండేయ, శాతవాహన యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ మల్లేష్ సంకశాల తదితరులు పోటీలో ఉన్నట్టు తెలుస్తోంది.

నేడు నగరంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

గణేశ్‌నగర్, జూన్ 5: నగరంలో అభివృద్ధి పనులు, సబ్‌స్టేషన్‌లో మరమ్మ తుల కారణంగా గురువారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ టు ఏడీఈ సుధీర్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. మహిళా డిగ్రీ కళాశాల, కశ్మీర్‌గడ్డ, ముకరంపుర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

యూనిఫాంలను త్వరగా కుట్టాలి..

గంగాధర, జూన్ 5: వారం రోజుల్లో పాఠశాలల ప్రారంభమవుతున్నందున యూనిఫాంలను ఆర్డర్ల మేరకు త్వరగా పూర్తి చేయాలని డీఈవో జనార్దన్‌రావు అన్నారు. బుధవారం ఆయన మండలంలోని రంగరావుపల్లిలో మహిళ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యూనిఫాం తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంక ఎన్ని తయారు చేయాల్సి ఉదని నిర్వాహ కులను ప్రశ్నించారు. ఏపీఎం పవన్ మాట్లాడుతూ తమ పరిధిలో 5,880 డ్రెస్సుల ఆర్డ ర్లుండగా 5,090 పూర్తి చేశా మని, మిగిలిన 790 ఈ రోజు పూర్తి చేస్తామని తెలి పారు. అనంతరం డీఈ వో రంగ రావుపల్లి, పత్తి కుంట పల్లిలో కొనసాగుతున్న అ మ్మ ఆదర్శ పాఠశాలల పనులను పరిశీలించారు. పాఠశాలల ప్రా రంభంలోగా అన్ని పనులు పూర్తి చేయా లని మండల అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎంఈవో వేణుకుమార్, ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యా యులు, వీవోలు ఉన్నారు.



యూనిఫాంలను పరిశీలిస్తున్న డీఈవో జనార్దన్‌రావు

గ్రూప్-1 ప్రిలిమ్స్ పకడ్బందీగా నిర్వహించాలి..



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

- మొబైల్ తో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదు..
- కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, జూన్ 5: గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను పకడ్బందీగా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. అభ్యర్థుల భవిష్యత్తు దృష్ట్యా చిన్న తప్పుకు ఆస్కారం ఇవ్వకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. బుధవారం కరీంనగర్‌లోని మహిళా డిగ్రీ కళాశాలలో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష కేంద్రాల సూపరిండెంట్లు, అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ టీజీపీఎస్సీ నిబంధనలను క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. అభ్యర్థులు ఈ నెల 9న ఉదయం 9 గంటల వరకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. బయోమెట్రిక్ హాజరు తీసుకుంటారని, 10 గంటలకు పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేస్తారని చెప్పారు. ఉదయం 10:30 గంటల నుంచి ఒంటి గంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. పకడ్బందీగా విధులు నిర్వర్తించాలన్నారు. ఏ చిన్న తప్పు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మొబైల్ ఫోన్లతోపాటు ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష కేంద్రాల్లో అనుమతి లేదని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు సరిగా పని చేస్తున్నాయో లేదో ఒకరోజు ముందే చూసుకోవాలన్నారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు కేంద్రాల్లో కనిపిస్తే క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి శ్రీలక్ష్మి, కొండగట్టు జేఎన్టీయూ ప్రొఫెసర్ బి సతీష్‌కుమార్, కలెక్టరేట్ సూపరిండెంట్ కాళిచరణ్ పాల్గొన్నారు.

ముగిసిన బాలభవన్ వేసవి శిక్షణ శిబిరం

- నేడు కలెక్టరేట్ ఆడిటోరియంలో ముగింపు వేడుక



మృదంగం నేర్చుకుంటున్న విద్యార్థులు

- కరీంనగర్ కల్చరల్, జూన్ 5: జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం ముగిసింది. ఏప్రిల్ 25 నుంచి 12 అంశాల్లో 750 మంది బాలబాలికలకు శిక్షణ ఇచ్చారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఉదయం 9 గంటల నుంచి ముగింపు వేడుక జరుగనుంది. కలెక్టర్, ఇతర అతిథుల చేతుల మీదుగా శిక్షణలో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రశంసాపత్రాలు అందజేయనున్నారు.

శిక్షణ శిబిరానికి మంచి స్పందన

- కట్ట మంజులాదేవి, సూపరెండెంట్, బాలభవన్

చిన్నారులు, తల్లిదండ్రుల నుంచి శిక్షణకు మంచి స్పందన వచ్చింది. గత సంవత్సరం 600 మంది విద్యార్థులు పాల్గొనగా ఈ యేడు 750 మంది పాల్గొన్నారు. శిక్షణకు సహకారాన్నందిస్తున్న ప్రభుత్వానికి, కలెక్టర్‌కు, విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు. గురువారం జరిగే ముగింపు వేడుకకు తల్లిదండ్రులు తమ పిల్లలతో పాటు హాజరు కావాలని కోరుతున్నాను.

లైసెన్స్ ఉన్న దుకాణాల్లోనే విత్తనాలు కొనాలి

హుజూరాబాద్, జూన్ 5: రైతులు పత్తి విత్తనాలను లైసెన్స్ ఉన్న ఎరువుల దుకాణాల్లోనే కొనాలని హుజూరాబాద్ ఏడీఏ సునీత అన్నారు. బుధవారం ఏడీఏ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. బీటీ-2 పత్తి విత్తనాల తయారీలో అన్ని కంపెనీలు ఒకే టెక్నాలజీ వాడతాయన్నారు. గత వానాకాలంలో పంట దిగుబడి గమనించిన రైతులు వాటినే వేసుకోవాలన్నారు. విత్తనాలు కొన్నప్పుడు రసీదును తప్పకుండా తీసుకోవాలన్నారు. 450గ్రాముల పత్తి విత్తన ప్యాకెట్ ధర 864 రూపాయలు ఉందని, రైతులు అంతకంటే ఎక్కువ చెల్లించొద్దని సూచించారు. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నాయని, వర్షాలు సమృద్ధిగా కురిసిన తర్వాతనే పత్తి విత్తనాలు వేయాలన్నారు. రైతులకు ఏమైనా సమస్యలుంటే వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని సందర్శించాలన్నారు.

తిమ్మాపూర్ జీపీకి గ్రీన్ చాంపియన్ అవార్డు ప్రదానం



ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణి ప్రసాద్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఎంపీవో, పంచాయతీ కార్యదర్శి

తిమ్మాపూర్, జూన్ 5: తిమ్మాపూర్ గ్రామ పంచాయితీ గ్రీన్ చాంపియన్ అవార్డుకు ఎంపికైంది. హైదారాబాద్‌లోని కాలుష్య నియంత్రణ బోర్డు ఆడిటోరియంలో అంతర్జాతీయ ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును ప్రదానం చేశారు. ఈఎఫ్ఎస్‌టీ విభాగం ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎ వాణిప్రసాద్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు, కార్యదర్శి డాక్టర్ బుద్ద ప్రకాష్ నుంచి జ్యోతి తిమ్మాపూర్ ఎంపీవో కిరణ్ కుమార్, తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కోరుకంటి మహేందర్‌రావు అవార్డును అందుకున్నారు.

ఉపాధి హామీ'లో జలసంరక్షణ పనులు

మూడు గ్రామాల్లో ఫాంపాండ్స్ నిర్మాణం

కరీంనగర్ రూరల్, జూన్ 5: ఉపాధి హామీ పనుల్లో బాగంగా జలసంరక్షణ పనులకు శ్రీకారం చుట్టింది. వేస విలో చెరువులు, కుంటలు, పూడికతీత ప నులు సాగాయి. ఫాంపాండ్స్ నిర్మా ణాలు చేప ట్టేందుకు గ్రామాలను ఎం పిక చేసి నిర్మాణాలు ప్రారంభిం చారు. ఈ పనులు పూర్తయితే ప్రస్తుత వర్షం కాలంలో కురిసే వాన నీటిని ఒడిసి పట్టేందుకు అవకాశమేర్పడుతుంది. కరీంనగర్ రూరల్ మండలంలో భూ గర్భ జలాలు అడుగంటి పోయాయి. దీంతో పంటలకు నీరందక వేసవిలో సాగు చేసిన పంట లు దెబ్బ తిన్నాయి. నీటి వినియోగం పెరుగుతున్న ప్రస్తు తం మూ డు వందల అడుగులకు పైగా బోర్లు వేయాల్సిన పరిస్థితి నెల కొంది. అడుగంటిన భూగర్బజలాలను పెం పొందిం చుకు నేందుకు అధికారులు జలసంరక్షణ చర్యలు చేప ట్టారు. మండలంలో దుర్శేడ్‌లో రెండు, నగునూర్, బహ దూర్‌ఖాన్ పేట గ్రామాల్లో ఒక్కొక్కటి చొప్పున ఫాం పాండ్స్ నిర్మిస్తు న్నారు. రైతులు ముందుకు వ్యవ సాయ భూముల్లోనూ నిర్మిస్తారు.



చెరువులో ఫాంపాండ్ పనులు చేస్తున్న ఉపాధి కూలీలు(ఫైల్)



నిర్మాణంలో ఉన్న పాంపాండ్

రైతులు ముందుకు రావాలి

- శోభరాణి, ఏపీవో



జలసంరక్షణ పనులకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. ఫాంపాండ్స్‌తో భూగర్భ జలాలు పెరుగుతాయి. ఈ విషయంపై రైతులలకు అవగాహన కల్పిస్తున్నాం. తమ పొలాల్లో ఫాంపాండ్స్ నిర్మాణానికి రైతులు ముందుకు రావాలి.

నీట్ ఫలితాల్లో 'అల్ఫోర్స్' విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ టౌన్, జూన్ 5: నీట్-24 ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుత మార్కులతో జయకేతనం ఎగురవేశారని అల్ఫోర్స్ అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం నగరంలోని అల్ఫోర్స్ కళాశాలలో నీట్‌లో అత్యు త్త మ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ నీట్‌లో ఎస్. హేమంత్ 691 మార్కులు, వి.హాసిని 671, డి.పూజిత 650, ఎస్.కౌశిక్ రెడ్డి 647, పి.అక్షర రెడ్డి 639, వి.శ్రీముఖి 619, మరియాసభ 619, ఏ.శ్రీవర్ధిని 613, ఎం.కమాలికా ప్రీతి 613, ఎస్.జ్ఞానద 604, ఎ.అమరేందర్ 598, బి.హాసిత 595, కె.శ్రీవిద్య 582, ఎం.డి.అఫ్గాన్‌ఖాన్ 579, ఎస్.సాయిప్రతిజ్ఞ 573, ఎం.ప్రతిమ 571, పి.శ్రీనాథ్ 566, షేక్ ఉమ్రా 561, తేజస్విని 560, మహీన్ నజ్మీన్ 560 మార్కులు సాధించారన్నారు. కె.సుహృదాఘవ పి.డబ్ల్యుడి కేటగిరిలో జాతీయస్థాయిలో 675వ ర్యాంకు సాధించారన్నారు. నీట్ కోచింగ్‌లో డాక్టర్స్- 30 ప్రత్యేక ప్రోగ్రామ్ ద్వారా కోచింగ్ అందించిన రెండో సంవత్సరంలో 10 మంది విద్యార్థులకు 600లకు పైగా మార్కులు రాగా, 20 మందికి 560 ఆపై మార్కులు, 41 మందికి 500 పై మార్కులు, 86 మందికి 450పై మార్కులు సాధించడం విశేషమన్నారు. పటిష్ఠ ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ, అకుంఠిత దీక్షతో నీట్‌లో అద్భుత ఫలితాలు సాధించారని విద్యార్థులను,తల్లిదండ్రులను, అధ్యాపకులను నరేందర్‌రెడ్డి అభినందించారు.



అల్ఫోర్స్ కాలేజీలో నీట్ టాపర్లను అభినందిస్తున్న చైర్మన్ నరేందర్‌రెడ్డి

'శ్రీచైతన్య' విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు

కరీంనగర్ టౌన్, జూన్ 5: నీట్-2024 ఫలితాల్లో స్థానిక శ్రీచైతన్య కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయి లో అద్భుత మార్కులు సాధించినట్లు కళాశాల డీన్ జగన్మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ముజామిల్ ఖాన్ 633, సిహెచ్.చందన 533, అజ్మీరా రాజు 530, మిట్ట సిరివెన్నెల 524, కాలబోయిన అర్జున్ 517, రేశ్వంత్‌రెడ్డి 510 మార్కులు సాధించారన్నారు. అలాగే 400లకు పైగా మార్కులను 15 మంది వి ద్యార్థులు సాధించడమే కాకుండా పరీక్షకు హాజరైన వారిలో 60శాతం మంది విద్యార్థులు క్వాలిఫై అయ్యారని తెలిపారు. అనునిత్యం పర్యవేక్షణ, నీట్ పరీక్ష నిర్వహించే వరకు విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపడం వల్లనే విద్యార్థులు జాతీయ స్థాయిలో అద్భుత ఫలితాలు సాధించారన్నారు. బుధవారం కళాశాలలో నీట్‌లో సత్తా చాటిన విద్యార్థులు వారికి సహకరించిన తల్లిదండ్రులను, శ్రీచైతన్య అధ్యాపక బృందాన్ని చైర్మన్ రమేశ్‌రెడ్డి అభినందించారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్‌రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ మల్లారెడ్డి, తిరు పతిరెడ్డి, శ్రీనివాస్, రాధాకృష్ణ, మోహన్ రావు, ఎంజిఎం శ్రీనివాస్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ రమేశ్‌రెడ్డి

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి
ఆట్రియమ్ - గచ్చిబౌలి
ఎస్2 సోమ - మల్లాపూర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్య - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
మంజీరామాల్ - కూకట్‌పల్లి
సి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్- అత్తాపూర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
సినిమాస్ - బాలానగర్
సినిమాస్ - చందానగర్
లక్ష్మీనరసింహ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షో షమోషో - చింతల్
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ నియో - నల్లగండ్ల

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి
ఆట్రియమ్ - గచ్చిబౌలి
ఎస్2 సోమ - మల్లాపూర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్య - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
మంజీరామాల్ - కూకట్‌పల్లి
సి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్- అత్తాపూర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
సినిమాస్ - బాలానగర్
సినిమాస్ - చందానగర్
లక్ష్మీనరసింహ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షో షమోషో - చింతల్
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ నియో - నల్లగండ్ల

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

100 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

ముత్తారం జూన్ 5: జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి పెద్దపల్లి జిల్లా కేంద్రానికి అక్రమంగా తరలిస్తున్న 100 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని బుధవారం తెల్లవారు జామున ముత్తారం మండలంలోని కాసర్ల గడ్డ వద్ద పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అక్రమంగా రేషన్ బియ్యాన్ని రవాణా చేస్తున్నారని అందిన సమాచారం మేరకు సివిల్ సప్లై అధికారి మంథని రవీందర్ రాతోడ్ ముత్తారం గ్రామంలో ఒక వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. 100 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గుర్తించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాసింపల్లి గ్రామానికి చెందిన దుగ్యాల సమ్మయ్య కొంతకాలంగా తక్కువ రేటుకు రేషన్ బియ్యాన్ని గ్రామస్థుల దగ్గర కొని ఎక్కువ రేటుకు అమ్ముకొని లాభం పొందుతున్నాడు. అదే క్రమంలో బుధవారం అంబాల అనిల్‌కు చెందిన ఓ వ్యానులో రేషన్ బియ్యాన్ని పెద్దపల్లికి చెందిన ఆంజనేయులు, రాజు తరలిస్తుండగా సివిల్ సప్లై అధికారి ముత్తారం రోడ్డు వద్ద పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు సివిల్ సప్లై అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ మధుసూదన్ తెలిపారు.



నిందితుల అరెస్టు చూపుతున్న సివిల్ సప్లై అధికారులు, పోలీసులు

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

వెండి, బంగారం ఆభరణాలు, రూ. లక్ష అపహరణ

కోరుట్ల, జూన్ 5: పట్టణంలోని అనంద్‌గిరినగర్ ప్రాంతం లోని తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగినట్లు కాలనీవాసులు, పోలీసులు బుధవారం తెలిపారు. కాలనీకి చెందిన పందిరి మురళి - కవిత దంపతులు మంగళవారం సాయత్రం ఇంటికి తాళంవేసి మేడిపల్లి మండలంలో రాజలింగపేట గ్రామంలో బంధువుల ఇంటికి వెళ్లారు. బుధవారం ఉదయం ఇంటి తులుపులు తీసి ఉన్న విషయం గమనించిన చట్టు పక్కల వారు చోరీ జరినట్లు గుర్తించి వారికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కవిత కుటుంబ సభ్యులు వెంటనే ఇంటికి చేరుకుని చూడగా ఇంటి తాళం పగులడొట్టి ఉండి ఇంట్లో సామగ్రి చిందర వందరగా పడి ఉంది. బీరువాలో చూడగా అందులో ని ఐదుతులాల వెండి, తులం బంగారు ఆభరణాలతో పాటు లక్ష నగదు అపహరణకు గురైనట్లు బాధితులు తెలిపారు. దీంతో కాలనీ వాసుల సహకారంతో పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ కిరణ్ కుమార్ తన సిబ్బంది తో సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపారు.

'నీట్'లో ట్రినిటి విద్యార్థుల జయకేతనం



నీట్ ర్యాంకర్‌ను అభినందిస్తున్న ట్రినిటి అధినేత దాసరి మనోహర్‌రెడ్డి

కరీంనగర్ టౌన్, జూన్ 5: నీట్-2024 ఫలితాల్లో స్థానిక ట్రినిటి జూనియర్ కళాశాలల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు. బుధవారం నగరంలోని ట్రినిటి కళాశాలలో ట్రినిటి విద్యాసంస్థల ఫౌండర్ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, ఛైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి నీట్‌లో జాతీయ స్థాయి ర్యాంకులను సాధించిన విద్యార్థులను అభినందించారు. ట్రినిటి విద్యార్థులు ముసాబ్ హుస్సేన్ 685 మార్కులు, బి.నిఖిల్ 681, సయ్యద్ ముజ కిర్ అలీ 676, ఎం.శశాంక్ 671, ఎ.ఆదిత్య 670, ఎ.కిరణ్ సింగ్ 667, పి.సందీప్ కుమార్ 665 మార్కులు, ఆర్.అజిత్ కుమార్ 657 మార్కులు, వివేక్ సిద్దార్థ్ 655 మార్కులు, ఎస్.మాళవిక 651 మార్కులు, ముజమ్మిల్ ఖాన్ 633 మార్కులు, వి.స్ఫూర్తి 599 మార్కులు, జె.కీర్తన 582 మార్కులు, వి.రాహుల్ 567 మార్కులు, సహరిష్ ఐమాన్ 558 మార్కులు, ఎస్.గంగశ్రీ 542 మార్కులు, ఆర్.ఆలేహ్యా 538 మార్కులు, ఎం. శ్రీజ 538 మార్కులు, పి.ప్రణయ్ 537 మార్కులు, సిహెచ్.విఘ్నేష్ 536 మార్కులు, ఈయేషా మహజబీన్ 535 మార్కులు, వై.అశ్లేష 532 మార్కులు, పి.శ్రీదీప 523 మార్కులు, హెచ్.కులకర్ణి 522 మార్కులు, సిహెచ్. సాయి మెహిత్‌రెడ్డి 507 మార్కులు, ఎస్‌కె గౌస్‌పాషా 505 మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో పటిష్టమైన ప్రణాళికతో, ఒత్తిడి లేని విద్యా విధానంతో ఈ ర్యాంకులు సాధించడం వీలైందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సి పాల్స్, అధ్యాపక బృందం ర్యాంకులు సాధించిన విద్యార్థు లు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



నిఖిల్ విష్ణు



సయ్యద్ అలీ



ఆదిత్య ఆనంద్



శశాంక్ మౌర్య

బస్సు ఢీకొని బాలుడి మృతి



మనీష్ (ఫైల్)

జగిత్యాలరూరల్, జూన్ 5: జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామానికి చెందిన మామిడాల మనీష్ (5) అనే బాలుడిని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు జగిత్యాల రూరల్ ఎస్సై సధాకర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మోరపల్లి గ్రామానికి మామిడాల మనీష్ అనే బాలుడు గ్రామంలో దుకాణానికి వెళ్లాడు. పండ్లు కొనుక్కొని తిరిగి తన ఇంటివైపు వెళ్లేందుకు రోడ్డు దాటుతున్న క్రమంలో రాయికల్ వైపు నుంచి జగిత్యాల వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు బాలుడిని ఢీకొట్టడంతో బస్సు వెనుక టైర్ కింద పడి అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి గంగన్న ఉపాధి నిమిత్తం సౌదీ వెళ్లగా తల్లి ఇంటి వద్దనే బాలుడితో కలిసి ఉంటుంది. మృతుడి తల్లి లత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. బాలుడి మృతికి కారణమైన వారిని శిక్షించి నష్టపరిహారం చెల్లించాలని సుమారు గంట పాటు రోడ్డుపైన మృతుడి బంధువులు ధర్నా చేశారు. విషయం తెలుసుకున్న జగిత్యాల రూరల్ సీఐ ఆరీఫ్ ఆలీఖాన్, ఎస్సై సధాకర్ సంఘటన స్థలానికి చేరుకుని మృతికి కారణమైన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు యువకుల మృతి



సృజన్ (ఫైల్)

ఇబ్రహీంపట్నం, జూన్ 5: ఇబ్రహీంపట్నం మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజేశ్వర్‌రావుపేట గ్రామానికి చెందిన బైరి సృజన్(29) అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాజేశ్వర్‌రావు పేట గ్రామానికి చెందిన బైరి సృజన్, జంగిటి శ్రీకాంత్‌లు ద్విచక్ర వాహనంపై రాజేశ్వర్‌రావుపేట నుంచి మెట్‌పల్లి వైపు వెళ్తున్నారు. మేడిపల్లి వద్ద జాతీయ రహదారిపై ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమణించి హుటాహుటిన మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్రడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం నిజామాబాద్ అసుపత్రికి తరలించారు. ఆసు పత్రిలో చికిత్స పొందుతూ బైరి సృజన్ మృతి చెందాడు. మరో యువకుడు శ్రీకాంత్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సంఘటన స్థలాన్ని పోలీస్‌లు పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ తెలిపారు.

పొరండ్లలో మరో యువకుడు..

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలంలోని పొరండ్ల గ్రామ శివారులో కండ్లపల్లి సాయిరాజ్ (22) అనే యువకుడిని బుధవారం బొలెరో వాహనం వేగంగా ఎదురుగా వచ్చి బైక్‌ను బలంగా ఢీకొన్న సంఘటనలో రాయికల్ మండలం చింతలూర్ గ్రామానికి చెందిన సాయిరాజ్ అనే యువకుడికి తలకు బలమైన గాయాలై అక్కడిక్కడే మృతిచెందాడని జగిత్యాల రూరల్ ఎస్సై సధాకర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మృతుడు సాయిరాజ్ తన ద్విచక్రవాహనంపై రాయికల్ మండలంలోని తన స్వగ్రామం చింతలూర్ నుంచి జగిత్యాలకు పని నిమిత్తం వెళ్తుండగా మార్గమధ్యలోని పొరండ్ల వద్ద ప్రమాదం చోటుచేసుకుందని తెలిపారు. మృతుడు సాయిరాజ్ తల్లి లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు పక్కకు దూసుకెళ్లిన ఆర్టీసీ అద్దెబస్సు

తంగళ్లపల్లి (సిరిసిల్ల రూరల్), జూన్ 5: తంగళ్లపల్లి మండలం పద్మనగర్ గ్రామ శివారులో ఆర్టీసీ అద్దెబస్సు బుధవారం అదుపు తప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. బస్సులో ఉన్న ప్రయాణికులు క్షేమంగా ఉండడంతో ఊపిరి పీల్చుకున్నారు. సిద్దిపేట ఆర్టీసీ డిపోకు చెందిన అద్దె బస్సు బుధవారం తెల్ల వారుజామున 34 మంది ప్రయాణికులతో వేములవాడకు బయల్దేరింది. తంగళ్లపల్లి మండలం పద్మ నగర్ శివారులో డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సు నడుపడంతో స్టీరింగ్ లాక్ పడింది. దీంతో బస్సు రోడ్డు పక్కన ఉన్న చెట్ల పొదల్లోకి వెళ్లి ఆగిపోయింది. బస్సులో ఉన్న ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో సురక్షితంగా బయటపడ్డారు. సంఘటన స్థలాన్ని పోలీసులు, ఆర్టీసీ అధికారులు పరిశీలించారు.

అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి



రాజశేఖర్ (ఫైల్)

రాయికల్, జూన్ 5: రాయికల్ పట్టణానికి చెందిన బైరి రాజశేఖర్ (65) మంగళవారం రాత్రి అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు ఎస్సై అజయ్ తెలిపారు. పట్టణానికి చెందిన రాజశేఖర్‌కు ఇద్దరు కుమారులున్నారన్నారు. ఈ కుటుంబానికి గత కొంతకాలంగా ఆస్తి పంపకాల గొడవలు జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలోనే ఈ నెల 4న రాత్రి రాజశేఖర్‌కు, పెద్ద కొడుకు నరేష్‌కు మధ్య వాగ్వాదం జరిగిందన్నారు. ఈ సమయంలో ఇరువురు ఒకరినొకరు పెనుగులాడుకున్నారని, ఈ పెనుగులాటలో రాజశేఖర్ అదుపు తప్పి కిందపడగా, అక్కడే కుప్ప కూలిపోయాడని ఎస్సై వివరించారు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడని, అయితే రాజశేఖర్ గుండె నొప్పితో చనిపో యి ఉండవచ్చని లేదా ఇతర కారణాల వల్ల మృతి చెంది ఉండవచ్చని మృతుని భార్య కమల ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. అయితే రాజశేఖర్‌కు మూడేళ్ల క్రితం గుండె ఆపరేషన్ జరిగిందని కుటుంబీకులు తెలిపారని ఎస్సై వివరించారు.

గల్ఫ్ నుంచి స్వగ్రామం చేరిన మృతదేహం

గంగాధర, జూన్ 5: మండలంలోని ఉప్పరమల్యాలకు చెందిన సందరగిరి రమేష్ (35) మే 10న దుబాయిలో మృతి చెందాడు. ఆయన మృతదేహం బుధవారం స్వ గ్రామానికి చేరింది. రమేష్‌ను ఓ ఏజెం టు 60 వేలు తీసుకుని విజిట్ వీసాపై దుబాయికి పంపించాడు. దుబాయిలో ఏడు నెలలు గడిచినా పని దొరకకపోవడంతో మానసింగా కృంగిపోయాడు. రెండు నెలల నుంచి పని లేక పోవడంతో మనస్తాపం చెందాడు. దీంతో ఆయ న ఆరోగ్యం దెబ్బతిన్న ది. తీవ్ర అనారోగ్యంతో మే 10న మృతి చెందాడు. ఆయన మృత దేహం బుధవారం స్వగ్రామానికి చేరుకుంది. రమేష్‌కు ఆరు లక్షల రూపాయల వరకు అప్పులున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

'నీట్'లో పారమిత విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ టౌన్, జూన్ 5: స్థానిక పారమిత సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థులు బొమ్మిడి శివ, ఎండి ఆయన్ నీట్-24 ఫలితాల్లో జాతీయ స్థాయిలో 647, 608 అత్యుత్తమ మార్కులు సాధించారని పారమిత చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం తొమ్మిది మంది విద్యార్థులు పరీక్ష రాయగా ముగ్గురు విద్యార్థులు అర్హత సాధించారని అన్నారు. విద్యార్థులను డైరెక్టర్లు అనూకర్‌రావు, రశ్మిత, వి.యు.ఎం.ప్రసాద్, ప్రిన్సిపాల్స్ శ్రీకర్ విద్యార్థులను అభినందించారు.

రెడ్డి సంఘం కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన రెడ్డి వెల్ఫేర్ సంఘం సభ్యులు

కరీంనగర్ రూరల్, జూన్5: కరీంనగర్ రూరల్ మండలం నగునూర్ గ్రామంలో రెడ్డి వెల్ఫేర్ సంఘం కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బోకూరి లక్ష్మారెడ్డి, అధ్యక్షుడిగా కస్తూరి రాజిరెడ్డి, ఉపాధ్యక్షులుగా దామరపెల్లి వెంకట్‌రెడ్డి, కార్యదర్శిగా కుంభం తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా కస్తూరి కృష్ణారెడ్డి, కోశాధికారిగా దామరపల్లి మహేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా కొమ్మిడి మల్లారెడ్డి, ఆమిడి అంజిరెడ్డి, దామెరపల్లి కనకరెడ్డి, దామెరపల్లి లక్ష్మీనారాయణ, తెలుకల భూపతిరెడ్డి, బోకూరి రాజులు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఎన్నికైన సభ్యులను రెడ్డి వెల్ఫేర్ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు.

మా ఊరి వాగు పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్

కరీంనగర్ కల్చరల్, జూన్ 5: నగరంలోని ఎక్స్‌ప్లోరికా పాఠశాలలో బుధవారం సాహితీ గౌతమి ఆధ్వర్యంలో జ్యోతిష పండితుడు, ఉపాధ్యాయుడు, రచయిత కాందూరి వేంకటేశ్వర్లు రాసిన 'మా ఊరి వాగు కవితలు-గేయాలు' పుస్తకావిష్కరణ చేశారు. ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్ హాజరై మాట్లాడుతూ మానవ జీవన పరిణామాలను పుస్తకంలో చక్కగా వివరించారని అన్నారు. ఈకార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల చైర్మన్ ప్రసాదరావు, సాహితీవేత్త డాక్టర్ గండ్ర లక్ష్మణరావు, అన్నాడి గజేందర్‌రెడ్డి, డాక్టర్ కలువకుంట రామకృష్ణ, గాజుల రవీందర్, వైరాగ్యం ప్రభాకర్, కెఎస్ అనంతాచార్య, నంది శ్రీనివాస్, నీలగిరి అనిత, దొమ్మాటి శంకర్‌ప్రసాద్, స్కూల్ ప్రిన్సిపాల్ శర్మిష్ఠ తదితరులు పాల్గొన్నారు. పుస్తకాన్ని వేంకటేశ్వర్లు-పద్మ దంపతులు సర్వవైదిక సంస్థానం‌ట్రస్టు ఉపకులపతి శ్రీభాష్యం వరప్రసాద్-కల్యాణి దంపతులకు అంకితమిచ్చారు.

అగ్నిపథ్ పరీక్షలో 'ద్రోణాచార్య' విద్యార్థుల హవా



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

కరీంనగర్ స్పోర్ట్స్, జూన్ 5: నగరంలోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల, ద్రోణాచార్య డిఫెన్స్ అకాడమిలో చదువుతున్న విద్యార్థులు ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన అగ్నిపథ్ ఆర్మీ ప్రవేశ రాత పరీక్షలో 20 మంది ఉత్తీర్ణులయ్యారని యాజమాన్యం తెలిపింది. 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఎస్.వి.జె.సి ద్రోణాచార్య డిఫెన్స్ అకాడమీ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరిక్రిష్ణ, వంగళ సంతోష్‌రెడ్డిలు సన్మానించారు.

బస్సులు రాని బస్టాండ్



నిరుపయోగంగా ఉన్న మానకొండూర్ బస్టాండ్

మానకొండూర్, జూన్ 5: మానకొండూర్ ఆర్టీసీ బస్టాండ్ నిరుపయోగంగా మారింది. 2000 సంవత్సరంలో బస్టాండ్‌ను ప్రారంభించారు. ఈ బస్టాండ్‌కు ఇప్పటి వరకు ఒక్క బస్సు వెళ్లలేదు. పట్టించుకునే వారు లేకపోవడంతో బస్టాండ్ రాత్రి వేళలో మందు బాబులకు అడ్డాగా మారింది. మానకొండూర్‌లోని తూర్పుదర్వాజ, పల్లె మీద, చెరువుకట్ట స్టాప్‌ల వద్దనే బస్సులను నిలుపుతున్నారు. ఆర్టీసీ అధికారులు బస్టాండ్‌లోని రూములను అద్దెకు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నారే తప్ప బస్సులు వచ్చేందుకు చర్యలు తీసుకోవడం లేద ని ప్రజలు విమర్శిస్తున్నారు. ఎమ్మెల్యే బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకరావాలని కోరుతున్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



చొప్పదండిలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

చొప్పదండి, జూన్ 5: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు, పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, పార్టీ పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, నాయకులు పెరుమాండ్ల గంగయ్యగౌడ్, కొట్టె అశోక్, పురం రాజేశం, గుర్రం రమేశ్, కడారి శంకర్, గుంటి స్వరూప, రాములు, కుమారస్వామి పాల్గొన్నారు. కొలిమికుంటలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ నెరుమట్ల మల్లేశం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు.

● రామడుగు: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలను రామడుగులో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జవ్వాజి హరీష్, ఉపాధ్యక్షుడు పూరెల్ల గోపాల్, మండల అధ్యక్షుడు తిరుపతి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న, ఆంజనేయులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

● గంగాధర: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు గంగాధరలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. గంగాధర అంబేద్కర్ విగ్రహం వద్ద, మండలంలోని అన్ని గ్రామాల్లో కేక్ కట్ చేశారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

వీణవంక, జూన్ 5: మండల కేంద్రం నుంచి పోతిరెడ్డిపల్లి సబ్ స్టేషన్ వరకు ఉన్న గ్రామాల్లో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్నా చెట్ల కొమ్మలను తీసి వేసేందుకు ఉదయం 8.30 నుంచి 10.30 వరకు విద్యుత్‌కు సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. రైతులు, గ్రామస్తులు సహకరించాలని కోరారు.

'పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత'



మాట్లాడుతున్న లింగంపల్లి చంద్రశేఖర్‌రావు

సుభాష్‌నగర్, జూన్ 5: పర్యావరణాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ది ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ అండ్ బయో డిజిల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు లింగంపల్లి చంద్రశేఖర్‌రావు అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నగరంలోని ప్రెస్‌భవన్‌లో పర్యావరణంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పరిరక్షించుకోవాల్సిన అవసరముందన్నారు. సదస్సులో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఆలమూరు రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షుడు అజయ్, మెట్టు కొండయ్య, లచ్చిరెడ్డి, సంపత్ కుమార్, ఆరుణ్, ప్రసాద్, శ్రీధర్, రమేశ్, ఎస్ అశోక్, చందు, ఎస్ ఆనంద్ పాల్గొన్నారు.

●కరీంనగర్ టౌన్: ప్రతి ఒక్కరూ మొక్కను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్ పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక స్వాధార్‌హోమ్‌లో జడ్జి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృక్షాలను మనం రక్షిస్తే మనల్ని వృక్షాలు రక్షిస్తాయని అన్నారు. కార్యక్ర మంలో న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శితో పాటు లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తనుకు మహేశ్, స్వాధార్‌హోమ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

● నగరంలోని ఎంఆర్‌వి భవన్‌లో సర్వోదయ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి పర్యావరణవేత్త తోట లక్ష్మణ్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అడవులు సమృద్ధిగా ఉంటే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు కనీసం మూడు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. ఈ సందర్భంగా సామాజిక వన విభాగశాఖ బాధ్యులు విద్యాసాగర్‌రావు వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. 1000 మొక్కలు నాటిన విద్యావేత్త గంజి సుజాతను అధ్యక్షుడు పెద్ది లక్ష్మీనారాయణ సన్మానించారు. కార్యక్రమంలో సంస్థ సహ అధ్యక్షుడు గంజి స్వరాజ్యబాబు, ప్రధాన కార్యదర్శి సామ నారాయణ, కోశాధికారి కొమురవెల్లి వెంకటేశం, ఎంఆర్‌వి భవనం గౌరవ అధ్యక్షుడు పాత శేఖర్, అధ్య క్షుడు జిల్లా అంజయ్య, సర్వోదయ ఉపాధ్యక్షులు జోగినపల్లి రఘునందన్‌రావు, కొంతం కృష్ణమూర్తి, సుధాకర్, గాదె నీలకంఠం, యాంసాని జగదీశ్వర్, గంగిశెట్టి సత్యనారాయణ, మధూకర్ పాల్గొన్నారు.

●కరీంనగర్ రూరల్: నగునూర్ గ్రామంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సమత ఆధ్వర్యంలో లైఫ్ సైన్సెస్ విభాగం వారు ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు వ్యాస రచన, ఉపన్యాస, చిత్ర లేఖన పోటీలను నిర్వహించారు. అనంతరం పర్యావరణ దినోత్సవం గురించి ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.సుష్మ, ఏసిఓ డి.లలితా పాల్గొన్నారు.

●దుర్శేడ్‌లో సెక్టార్ ఎలబోతారం అంగన్‌వాడీ కేంద్రంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మీనారా యణ, సీడీపీఓ నిర్మల పాల్గొన్నారు.

●కరీంనగర్ అర్బన్: జంతువుల సేవలో ఉండే వారికి అంటువ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని మెడికవర్ క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, ఫీజిషియన్ డాక్టర్ నాగరాజు అన్నారు. వరల్డ్ ఎన్విరాన్‌మెంట్ డేను పురస్కరించుకుని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం డీర్ పార్క్‌లో ఉద్యోగులు, సిబ్బందికి హెల్త్‌టాక్ ద్వారా జంతువుల నుంచి వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు. మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రెంజ్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కర్ణాకర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేని కళాశాలలపై చర్య తీసుకోవాలి

భగత్‌నగర్, జూన్ 5: అనుమతి లేని ఇంటర్ కళాశాలలపై చర్యలు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా ఇంటర్ విద్యాధికారి ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాల్లో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అనుమతి లేని కళాశాలలు మూసి వేసే వరకు ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నగర కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, జిల్లా నాయకులు కసిరెడ్డి సందీప్‌రెడ్డి, శ్రీకాంత్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

●విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్న ఆదిత్య కళాశాల గుర్తింపు రద్దుచేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బోనగిరి మహేందర్, ప్రధాన కార్యదర్శి బ్రాహ్మనపల్లి యుగందర్‌లు డిమాండ్ చేశారు. అడ్మిషన్లు ఆదిత్య కళాశాలలో, క్లాసులు అకాష్ ఇనిస్టిట్యూట్‌లో నిర్వహిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కళాశాల ఉన్న చోట తరగతులు నిర్వహించాలి కాని నిబంధనలు తుంగలో తొక్కుతూ తరగతులు నిర్వహిస్తు న్నారన్నారు. కళాశాలపై వెంటనే చర్యలు చేపట్టాలని లేనిచో ఏఐవైఎఫ్ ఆధ్వ ర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

'బీఆర్ఎస్ ఓటమికి గంగుల నైతిక బాధ్యత వహించాలి'

కరీంనగర్ రూరల్, జూన్ 5: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మూడో స్థానానికి పడిపోయినందున ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నైతిక బాధ్యత వహించాలని కాంగ్రెస్ నాయకుడు కొత్తెట్టి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం తీగలగుట్టపల్లిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గంగుల కమలాకర్ ఆయన భవిష్యత్తును మాత్రమే చూసుకొని ఇతర సీనియర్ నాయకులను పట్టించుకోలేదని ఆరోపించారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మూల కృష్ణారెడ్డి, రాజ్‌కుమార్,రాజిరెడ్డి, అశోక్, దామోదర్, బత్తుల సత్యనారాయణ,అల్లిబిల్లి నగేష్, వడ్లకొండ వినయ్ పాల్గొన్నారు.

'విద్యార్థుల్లో క్రీడల్లో రాణించాలి'



బహుమతులు అందుకున్న సెయింట్‌జార్జ్ విద్యార్థులు

భగత్‌నగర్, జూన్5: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (సిబిఎస్ఈ) విద్యాసంస్థల చైర్మన్ పి.ఫాతిమారెడ్డి అన్నారు. పాఠశాలలో నెల రోజులుగా క్రికెట్ కోచ్ నరేన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మర్ క్యాంప్‌లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెమెంటోలు ప్రదానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో సమయాన్ని విద్యార్థులకు క్రికెట్ నేర్చుకోవడం, తల్లిదండ్రులు అనుమతించడం గొప్ప విషయమన్నారు. విద్యార్థులకు క్రీడలతో శారీరక దృఢత్వం కలుగుతుందన్నారు. సివిల్ ఇంజనీర్ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వేసవి కాలం సెలవులు రాగానే ఊర్లు తిరగడం కాకుండా కొత్త విషయాలను నేర్చుకోవడం అభినంద నీయమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిరంజన్, శ్రీకాంత్, అనూప్, జగన్, వెంకటేష్ పాల్గొన్నారు.

గోవంశ రక్షణ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ బండి సంజయ్‌కుమార్

కరీంనగర్ కల్చరల్, జూన్ 5: స్థానిక ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో బుధవారం గోరక్షా విభాగ్ బాధ్యుడు పుట్కూరి రాధాకృష్ణారెడ్డి నేతృత్వంలో గోవంశ రక్షణ సంవర్ధన సమితి ఆధ్వర్యంలో గోవంశ రక్షణ పోస్టర్‌ను ఎంపీ బండి సంజయ్‌కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రాంత సేవా ప్రముఖ్ కోమాళ్ళ రాజేందర్‌రెడ్డి, ఆదిమూలం విద్యాసాగర్, తోట రాజేందర్, విఠలాచారి, రేపల్లి లింగమూర్తి, బాలరాజ్ పాల్గొన్నారు.

●ఎంపీ బండి సంజయ్‌కి సన్మానం

ఎంపీ బండి సంజయ్‌కుమార్‌ను బీజేపీ నాయకులు నరహరి లక్ష్మారెడ్డి, శివరామకృష్ణయ్య సన్మానించారు.

●భగత్‌నగర్: బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి, బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు అఫ్సర్ పాషా, జనగాం జిల్లా అధ్యక్షుడు దశమంత్‌రెడ్డి తదితరులు బండి సంజయ్‌కి అభినందనలు తెలిపారు.

●సుభాష్‌నగర్: ఎంపీ బండి సంజయ్‌ని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కేవపరెడ్డి, కార్యదర్శి రాధాకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు సురేష్, కోశాధికారి పోరెడ్డి శ్రీహరిరెడ్డి అభినందించారు.

మొక్కలు నాటడం ప్రతీ ఒక్కరి బాధ్యత



హుజూరాబాద్ కోర్టులో మొక్కలు నాటుతున్న మున్సిఫ్ మెజిస్ట్రేట్ పద్మ సాయిశ్రీ, శంకరపట్నంలో ఉపాధిహామీ కూలీలకు అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో శ్రీవాణి

హుజూరాబాద్ లీగల్, జూన్ 5: మొక్కలు నాటడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని మున్సిఫ్ మెజిస్ట్రేట్ పద్మ సాయిశ్రీ అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హుజూరాబాద్ కోర్టు ఆవరణలో ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా వాతావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోస్కుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మట్టెల తిరుపతి, ఏజీపీ శ్రీనివాస్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు లింగారెడ్డి, మౌనిక, సమ్మయ్య పాల్గొన్నారు.

● హుజూరాబాద్: చెట్లతో మానవ మనుగడ సాధ్యమవుతుందని సామాజి క కార్యకర్త నలుబాల వేణుగోపాల్ అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హుజూరాబాద్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపరీతమైన ఎండలు, పర్యావరణ కాలుష్యం వంటి పరిస్థితులను ఎదుర్కోవాలంటే చెట్లను పెంచడం చాలా అవసరమన్నారు. . మున్సిపాలిటీ పరిధిలోని బోర్నపల్లిలో సనా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పర్యావరణంపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సమ్మయ్య, రమేష్, రాజేందర్, సదయ్య, సుధాకర్, మహ్మద్ అస్మభాను, మహ్మద్ సలాముద్దీన్ పాల్గొన్నారు.

● హుజూరాబాద్‌రూరల్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని వరంగల్ ఎన్ఐటీ మెకానికల్ విభాగం అధ్యాపకుడు డాక్టర్ అంబా ప్రసాద్ అన్నారు. మండలంలోని సింగాపూర్ కిట్స్‌లో బుధవారం కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె. శంకర్ అధ్యక్షతన ల్యాండ్ రెస్టోరేషన్ డిజార్టిఫికేషన్ అండ్ డాట్ రెజిలియన్స్ అనే అంశంపై సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమిని పరిరక్షించాల్సిన బాధ్యతపై అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె ఈశ్వరయ్య, రిజిస్ట్రార్ డాక్టర్ వి రాజేశ్వర్‌రావు, ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా వరంగల్ చైర్మన్ డాక్టర్ అనుముల రామచంద్రారెడ్డి, సెక్రెటరీ గిరిధర్ పాల్గొన్నారు.

● శంకరపట్నం: పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని కేశవపట్నం, కొత్తగట్టు గ్రామాల్లో ఎంపీడీవో శ్రీవాణి, మొలంగూర్‌లో తహసీల్దార్ అనుపమ, వివిధ గ్రామాల్లో ప్రత్యేకాధికారులు మొక్కలు నాటి పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు.

● సైదాపూర్: మండల కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం వెన్నెల మహిళ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వెన్నెల, భారతి, స్వరూప పాల్గొన్నారు.

క్రికెట్ పోటీల విజేత మొగిళిపాలెం

తిమ్మాపూర్, జూన్ 5: మండలంలోని రేణికుంట గ్రామంలో జరుగుతున్న ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నమెంట్‌లో మొగిళిపాలెం జట్టు విజేతగా నిలిచింది. 50 రోజులపాటు జరిగిన ఈ పోటీలు బుధవారం రాత్రి ముగిశాయి. పోటీల్లో 52 జట్లు పాల్గొన్నాయి. బుధవారం మొగిలిపాలెం, రేణికుంట జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరగగా మొగిళిపాలెం గెలిచింది. రేణికుంట జట్టు రన్నరప్‌గా నిలిచింది. కార్యక్రమానికి వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు క్రికెట్ పోటీలకు సహకరించిన మాజీ సర్పంచ్ బొల్లం సుధాకర్, బోనగిరి వేణుగోపాల్, కిషన్, డాక్టర్ శరత్ కమార్‌రెడ్డి విజేతలకు ట్రోఫీలను, నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు కొర్రి వంశీ, బోయిని శేఖర్, జకిడి అనిల్, బామండ్ల ప్రవీణ్, బోయిన సురేష్, వెంకన్న, ఎలుక అంజయ్య, తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఏపీలో విజయంపై టీడీపీ సంబరాలు

గంగాధర, జూన్ 5: ఆంధ్రప్రదేశ్‌లో విజయం సాధించడంపై టీడీపీ నాయకులు మండల కేంద్రంలో బుధవారం సంబరాలు జరుపుకున్నారు. టీడీపీ మండలాధ్యక్షుడు మల్కాపురం రాజేశం ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చారు. కార్యక్రమంలో వైద భూపతి, శ్రీపతిరావు, వేణుగోపాల్, మధు తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ విజయంపై బీజేపీ సంబరాలు



చిగురుమామిడిలో బీజేపీ నాయకుల సంబరాలు

చిగురుమామిడి, జూన్ 5: కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ భారీ మెజార్టీతో గెలుపొందడంపై చిగురుమామిడి బస్టాండ్ వద్ద బీజేపీ నాయకులు బుధవారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురుమామిడి మండలంలో కాంగ్రెస్ కంటే బీజేపీకి అధికంగా ఓట్లు వచ్చాయని తెలిపారు. బీజేపీని ఆదరించిన మండల ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ జేరిపోతుల శ్రీనివాస్, నాయకులు కంది శంకర్, శ్రీనివాస్, చంద్రయ్య, సంతోష్, అచ్చ రవీందర్, అంజయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

● ఇల్లందకుంట: కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌కుమార్ భారీ మెజార్టీతో గెలువడంపై మండలంలోని కనగర్తిలో బీజేపీ నాయకుడు మట్ట పవన్‌రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో బాల్‌రెడ్డి, రాజు, సంపత్, ఓంకార్, సతీష్, సుధాకర్, కిరణ్, శరత్‌చంద్ర, రాజయ్య, అయిలయ్య భాస్కర్, సంపత్, మహేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ ఆత్మహత్య

కరీంనగర్ క్రైం, జూన్5: ఆర్థిక సమస్యలతో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ సన్నిది రవికుమార్(54) బుధవారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని కరీంనగర్ రెండో ఠాణా పోలీసులు తెలిపారు. కరీంనగర్ విద్యానగర్‌లో నివాసం ఉంటున్న రవికుమార్ ఫిబ్రవరి నెలలో పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించాడని మృతుడి భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. బ్యాంక్ రుణం తీసుకుని ఇంటి మొదటి అంతస్తును నిర్మించిన రవికుమార్, మరో వైపు పిల్లల చదువుకు డబ్బులు సరిపోవటం లేదని మనోవేదన చెందేవాడని భార్య ఫిర్యాదులో తెలిపారు. రవికుమార్ బుధవారం ఉదయం 11:30 గంటల సమయంలో సీలింగ్‌ఫ్యాన్‌కు ఉరి వేసుకోగా అతని భార్య కొడుకులు గమనించి అతన్ని ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి మరణించాడని వెల్లడించారు. రవికుమార్ కరీంనగర్ అర్బన్ ఎక్సైజ్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మృతుడి భార్య మౌనిక ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రెండో ఠాణా పోలీసులు తెలిపారు.

'ఇండియా కూటమిదే నైతిక విజయం'

సుభాష్‌నగర్, జూన్ 5: పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమిదే నైతిక విజయమని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్ అన్నారు. బుధవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షాలపై తీవ్రమైన నిర్బంధం విధించిందని, దీంతో 60 నుంచి 70 సీట్లు తారుమారు అయ్యాయని ఆరోపించారు.

బీజేపీ శ్రేణుల సంబురాలు

కరీంనగర్ టౌన్, జూన్ 5: కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా వరుసగా రెండోసారి భారీ మెజార్టీతో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ గెలుపొందడంపై బీజేపీశ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. బుధవారం నగరంలోని 17వ డివి జన్‌లో పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి కేక్, స్వీట్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు రవీందర్‌రెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి, విష్ణు ప్రసాద్‌రావు, చంద్రగిరి వేణు, లక్ష్మిరాజం, సాయికృష్ణ, ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన టీఎన్‌జీవో సంఘం

సుభాష్‌నగర్, జూన్ 5: ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం కలెక్టర్ పమేలాసత్పతిని కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా దారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విజయవంతంగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేశారని కొనియాడారు. శాంతి భద్రతలు పరిరక్షించుకుంటూ ఎన్నికలు ప్రశాంతంగా పూర్తి చేసిన సీపీ అభిషేక్ మోహంతికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి సంగెం లక్ష్మన్‌రావు, అసోసియేట్ అధ్యక్షుడు రాగి శ్రీనివాస్, కోశాధికారి కిరణ్‌కుమార్, అర్బన్ అధ్యక్షుడు సర్దార్ హర్మిం దర్‌సింగ్, రూరల్ అధ్యక్షుడు మారుపాక రాజేశ్ భరద్వాజ్, కార్యదర్శి నేరేళ్ళ కిషన్, గూడ ప్రభాకర్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, సబిత, సునీత పాల్గొన్నారు.

తాహెర్‌కొండాపూర్‌ను సందర్శించిన డీపీవో

కరీంనగర్ రూరల్, జూన్ 5: కేంద్ర ప్రభుత్వం ప్రకటించే జాతీయ ఉత్తమ గ్రామపంచాయతీ విభాగంలో పచ్చదనం-పరిశుభ్రతలో జిల్లా నుంచి తాహెర్‌కొండాపూర్‌ను అధికారులు ఎంపిక చేశారు. కరీంనగర్ రూరల్ మండలం తహెర్‌కొండాపూర్ గ్రామాన్ని జిల్లా పంచాయతీ అధికారి రవీందర్ సందర్శించారు. ఈమేరకు గ్రామంలోని నర్సరీ, వైకుంఠదామం, కంపోస్టు షెడ్డును డీపీవో పరిశీలించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమావేశమై అవార్డుకు అవసరమైన సౌకర్యాలపై ఎంపీవో జగన్మోహన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మమతతో చర్చించారు.

సుబ్రహ్మణ్యస్వామికి ఫలపంచామృతాభిషేకం

కరీంనగర్ రూరల్, జూన్5: కృతికా నక్షత్రం పురస్కరించుకుని బుధవారం కరీంనగర్ మండలం నగునూర్ గ్రామంలోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలోని ఉమాసుతుడైన శ్రీవల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్యా స్వామి వారులకు ఫలం పంచామృతాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వరశర్మ పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

సుల్తానాబాద్, జూన్ 5: పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని నీరుకుళ్ల మానేరు వాగు ప్రాంతంలో బుధవారం రాత్రి ఓ యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. మానకొండూరు మండలం ఊటూరు గ్రామానికి చెందిన బొమ్మనవేని సతీష్ అనే యువకుడు నీరుకుళ్ల మానేరు ప్రాంతానికి వచ్చి పురుగుల మందు తాగి, ఆ విషయం తన స్నేహి తులకు సెల్‌ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. వెంటనే సంఘటన స్థలానికి స్నేహితులు చేరుకుని అపస్మారక స్థితిలో ఉన్న సతీష్‌ను సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ అస్పత్రికి తరలించారు. సతీష్ కరీంనగర్‌లో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో కేర్ టేకర్‌గా పనిచేస్తున్నట్లు తెలిసింది. ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు తెలియరాలేదు.

బాధిత కుటుంబానికి పరామర్శ

గన్నేరువరం, జూన్ 5: మండల కేంద్రానికి చెందిన పత్తి మమత ఇటీవల ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మమత కుటుంబసభ్యులను బీజేపీ మానకొండూరు అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఆయన వెంటన బీజేపీ మండల అధ్యక్షుడు నగునూరి శంకర్, సత్తయ్య మల్లయ్య, హరీష్, గౌతమ్ ఉన్నారు.

అనారోగ్యంతో అధ్యాపకుడి మృతి

హుజూరాబాద్‌రూరల్, జూన్5: మండలంలోని సింగాపూర్ వీఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకుడిగా పనిచేస్తున్న గాజుల రఘు అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందాడు. రెండు నెలల క్రితం అనారోగ్యానికి గురైన రఘు హైద్రాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. రఘుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆయన మృతిపై మాజీ ఎమ్మెల్యే సతీష్‌బాబు, కళాశాల ప్రిన్సిపాల్ హనుమకుమార్, అధ్యాపకులు సంతాపం వ్యక్తం చేశారు.

గో రక్ష కరపత్రాల ఆవిష్కరణ

హుజూరాబాద్‌రూరల్, జూన్ 5: మండలంలోని కనుకుల గిద్దెలో గోరక్ష కరపత్రాలను వీహెచ్‌పీ మండల అధ్యక్షుడు కంకణాల రమేష్‌రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా గోరక్ష ప్రముఖ్ రావుల అనిల్, వీహెచ్‌పీ మండల కార్యదర్శి బాషాబోయిన చంద్రయ్య, వివిధ గ్రామల అధ్యక్షులు రావుల సురేష్, పల్లె ప్రతాప్‌రెడ్డి, బండ సంతోష్, బోయిన కొండల్, సుధాకర్‌రెడ్డి, కిషన్ పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుపై అవగాహన

హుజూరాబాద్‌రూరల్, జూన్ 5: సిర్సపల్లిలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఉద్యానవన, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో లోహియా ఎడిబుల్ ఆయిల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర సాంకేతిక సలహాదారు డాక్టర్ యాగాస్ రంగ నాయకులు మాట్లాడారు. రాబోయే రోజుల్లో ఆయిల్‌పామ్ సాగుకు మంచి డిమాండ్ ఉంటుందన్నారు. అనంతరం మహేందర్‌యాదవ్ అనే రైతును సన్మానించారు. కార్యక్ర మంలో జమ్మికుంట కేవీకే శాస్త్రవేత్త వేణుగోపాల్, ఉద్యానవన శాఖాధికారి అయిలయ్య, జిల్లా రిజినల్ మేనేజర్ విజయభరత్, మాజీ సర్పంచ్ విజయ్ కుమార్, క్లస్టర్ ఏఈవో అనూష, వేణు పాల్గొన్నారు.